ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
జయశంకర్ భూపాలపల్లి
ములుగు
ఆదివారం 24 నవంబరు 2024



చలికాలంలో వాకింగ్!



రఘునాథపల్లిలో వాకింగ్ చేస్తున్న వాకర్లు



సండే స్పెషల్
SUNDAY SPECIAL

- దీర్ఘకాలిక వ్యాధులకు దివ్యౌషధంలా నడక
- మిగిలిన రోజుల్లో కన్నా ఇప్పుడే ఎక్కువ అవసరమంటున్న నిపుణులు
- అసోసియేషన్లుగా ఏర్పడుతున్న వాకర్లు
- ఆరోగ్యంతో పాటు పొదుపుపైనా దృష్టి

నిత్యం ఉదయాన్నే వాకింగ్ చేయడమనేది సర్వ రోగ నివారిణి అని.. సంపూర్ణ ఆరోగ్యానికి కీలక సూత్రమని అందరికీ తెలుసు. అందుకే గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా రోజూ తెల్లవారుజామున అరగంట నుంచి గంట పాటు వాకింగ్ చేయడం అనేక మందికి అలవాటు. 'నడక'పైనే ఆరోగ్య జీవన నడవడిక ఆధారపడి ఉందన్న విషయాన్ని గ్రహిస్తున్నారు. ఫలితంగా మార్నింగ్ వాక్ చేసే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఎండాకాలం, వానాకాలం, చలికాలం అనే తేడా లేకుండా యువత నుంచి వృద్ధుల వరకు వాకింగ్, వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని రక్షించుకుంటున్నారు. అయితే మిగతా కాలాల మాటెలా ఉన్నా.. చలికాలంలో మాత్రం నడకవల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. వాతావరణంలో తేమ శాతం మూలంగా బిగుసుపోయిన కండరాల్లో ఉత్తేజం నింపుతుందని, రోజంతా శరీరం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండేలా చూస్తుందని చెబుతున్నారు.

- రఘునాథపల్లి, ఆంధ్రజ్యోతి

7

సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

- ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరంలో మంత్రి సీతక్క



ములుగులో క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

ములుగు కలెక్టరేట్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని, ఉద్యోగుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, హైదరాబాద్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్తంగా జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలకు నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అత్యధికస్థాయిలో క్షేత్రస్థాయి ఉద్యోగులు ఉన్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మా ఆడబిడ్డలు, ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆపన్నహస్తం, వారి ఆరోగ్య సంరక్షణలో ఆత్మీయనేస్తమని అన్నారు. అధికశాతం మంది మహిళా ఉద్యోగులు ఉన్న మనశాఖలో రాష్ట్రంలో మాతా, శిశు మరణాలను తగ్గించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఎన్నో కష్టనష్టాలకోర్చి గర్భిణులు, బాలింతలు, శిశువులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ వారి మెరుగైన జీవనానికి పాటుపడుతున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు సరైన గుర్తింపు ఇవ్వాలని అన్నారు. ఎన్నో ఏళ్లనాటి నుంచి పనిచేస్తున్న వారికి ప్రభుత్వం తరఫున సరైన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇతర ప్రయోజనాలు అందించేందుకు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని, అవి త్వరలోనే అమలులోకి వస్తాయని అన్నారు. ఏ నిర్ణయాలు తీసుకున్నా ఉద్యోగుల ఆరోగ్యాన్ని మించిన అంశం మరేదీలేదనే ఉద్దేశంతో మహిళా భివృద్ధి, శిశు సంక్షేమశాక, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఈ ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రంలో మొట్టమొదటిసారి ములుగు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. క్యాన్సర్ ఏరూపంలో వస్తుందో మనకు తెలియదని, దానిని ముందస్తు పరీక్షలు చేసుకుని ప్రాథమికదశలోనే గుర్తించడం ద్వారా ప్రాణా పాయ పరిస్థితుల నుంచి బయటపడవచ్చునని అన్నారు. ఈ రోజుల్లో తినే ఆహారంలో జరిగే కల్తీ వల్ల చాలావరకు ప్రమాదకరమైన క్యాన్సర్లు వస్తున్నాయని, ప్రజలంతా నాణ్యమైన, కల్తీలేని ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని అన్నారు. ఈ పరీక్షలను జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. కలెక్టర్ టీఎస్.దివాకర మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు లబ్ధి పొందేలా ఈ కార్యక్రమాన్ని రెండురోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 24న ఏటూరునాగారం ఐటీడీఏ గిరిజన భవన్‌లో జరిగే శిబిరాన్ని ఆ సమీప మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు సమాజంలో తమ బాధ్యతగా క్యాన్సర్ ప్రమాదం నుంచి మహిళలను కాపాడాలనే దృఢసంకల్పంతో ఈ ఫౌండేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ ఇ.అక్కేశ్వర్‌రావు, జిల్లా సంక్షేమ అధికారి కె.శిరీష, తాడ్వాయి సీడీపీవో మల్లీశ్వరి, ఐసీఐసీఐ బ్యాంకు మేనేజర్ దమ్మ శ్రీకాంత్, హైసియా అధ్యక్షుడు నందెల్ల ప్రశాంత్, నిర్మాణ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయూర్, అన్ని సెక్టార్ల సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

తాడ్వాయిలో పర్యటించిన మంత్రి

తాడ్వాయి (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క మండలంలోని కొండపల్లి గ్రామంలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కొండపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు, మేడారం సమ్మక్క-సారలమ్మ ఆలయ ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ అరెం లచ్చుపటేల్ గృహప్రవేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కుమార్తెలు రీతికపటేల్, లక్మదిదిక పటేల్ కర్ణవేదన శుభకార్యంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, తాడ్వాయి మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, నాయకులు గాంధీ, బైరెడ్డి భగవాన్‌రెడ్డి, ఎమ్డీ.ముజాఫర్ హుస్సేన్, ఇర్ప సునీల్‌దొర, రేగ కల్యాణి, రాంరెడ్డి, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సామాజిక ఆర్థిక సర్వే డేటాను పకడ్బందీగా ఆన్‌లైన్ చేయాలి

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, నవంబరు 23: సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే డేటాను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం భూపాలపల్లి కలెక్టరేట్‌లో సామాజిక సర్వే ప్రక్రియ నిర్వహణపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, మండల, మునిసిపాల్ ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సర్వే రెండురోజుల్లో పూర్తి అవుతుందన్నారు. సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేస్తున్నందున సిబ్బందికి, సహకరించిన ప్రజలను అభినందించారు. అదే స్ఫూర్తితో డేటా నమోదును ఖచ్చితత్వంతో పూర్తి చేయాలన్నారు. ఏచిన్న పొరపాటుకు తావులేకుండా డేటా ఆన్‌లైన్ పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం 619 డేటా ఆపరేటర్లను నియమించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ చేసిన అనంతరం ఫారాలను ట్రంక్ బాక్స్‌ల్లో భద్రపరచాలన్నారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సిపిఓ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతను పాటించేలా పర్యవేక్షించాలి

సంక్షేమ హాస్టల్స్, మధ్యాహ్నభోజన, అంగన్వాడీ కేంద్రాలు, ఆస్పత్రుల్లో ఆహారం కలుషితం కాకుండా నిరంతర పర్యవేక్షణ తో నాణ్యమైన భోజనం అందించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో డిఎస్ఓ,విద్యా, ఆరోగ్య, గురుకుల, ఎస్సీఎస్టీబీసీ సంక్షేమ హాస్టళ్ల అధికారులు, ఆస్పత్రుల సూపరిటెం డెంట్‌లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహారం కల్తీ కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. చికెన్ కోడిగుడ్లు, ఉల్లిపాయలు, కూరగాయల నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలిం చాలన్నారు. ఆహారం కల్తీ అయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, డీఈవో రాజేందర్ పాల్గొన్నారు.

ప్రజలు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

- ములుగు కలెక్టర్ దివాకర



ఎల్బీనగర్‌లో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

గోవిందరావుపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ సంస్థలు కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టీఎస్.దివాకర అన్నారు. మండలంలోని రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్బీనగర్, మాన్యతండా గ్రామాల్లో శనివారం కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో గ్రామసభ జరగగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఆయా గ్రామాల్లో నిర్మాన్ సంస్థ, ఇతర కార్పొరేట్ సంస్థలు కల్పించనున్న మంచినీరు, డ్రెయినేజీ, తదితర సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామస్థులనుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఆతదుపరి ఆయా కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పలు వీధులను సందర్శించారు. ఈ గ్రామసభలో తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీడీవో జవహర్‌రెడ్డి, ఎంపీవో శరత్, పంచాయతీ సెక్రటరీ స్వర్ణ, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైల్వే అభివృద్ధికి వేగంగా అడుగులు
- కాజీపేట రైల్వేస్టేషన్‌కు డివిజన్ హోదా ఇచ్చేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- కాజీపేటలోనే కోచ్ ఫ్యాక్టరీకి ఏర్పాటుకు ఇప్పటికే అనుమతి
- వేగంగా వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులు
- కొత్త రైల్వే మార్గాలకు నిధులు విడుదల చేసిన కేంద్రం
- కొత్త రైల్వే కనెక్టివిటీతో పెరగనున్న రవాణా సౌకర్యం



7లో

ఓరుగల్లు రైలు యమ స్పీడు

రైల్వే మార్గాల పెంపు, ఫ్యాక్టరీల ఏర్పాటు, డివిజన్‌కు రూపకల్పన, వ్యాగన్ల తయారీలతో ఓరుగల్లులో రైల్వే అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇన్నాళ్లు రైల్వే విషయంలో వెనుకబడి ఉన్న ఓరుగల్లుకు ఇక మహర్దశ పట్టనుంది. రైల్వే శాఖకు సంబంధించి పలు అభివృద్ధి పనులను కాజీపేట జంక్షన్ కేంద్రంగా చేయబోతున్నారు. ఇందులో ముఖ్యంగా కాజీపేట రైల్వే డివిజన్‌కు మార్గం సుగమమైంది. విశాఖ జోన్ ఏర్పాటుకాబోతున్న తరుణంలో దక్షిణ మధ్య రైల్వేలో అతి ముఖ్యమైన కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా మార్చబోతున్నారు. ఈ మేరకు అధికారులు హద్దులను నిర్ణయించే పనిలో ఉన్నారు. అలాగే కోచ్ ఫ్యాక్టరీ పనులు జరుగుతున్నాయి. కాజీపేట జంక్షన్‌లో ఇప్పటికే డీజిల్ లోకోషెడ్స్, ఎలక్ట్రిక్ లోకోషెడ్స్ ఉండగా, వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. రూ.521కోట్ల వ్యయంతో 160 ఎకరాల్లో నిర్మితమయ్యే ఈ ఫ్యాక్టరీకి కిందటేడు జూలై 8వ తేదీన ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. యేడాదిలోగా దీన్ని ఏర్పాటు చేయనున్నారు. అలాగే కొత్త రైల్వే మార్గాల రూపకల్పనకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ పనులతో కాజీపేట జంక్షన్‌కు మంచిరోజులు రాబోతున్నాయి.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్



ఘాతుకానికి పాల్పడింది ఎవరు..?

- డిప్యూటీ కార్యదర్శి మహేందర్ ఉన్నట్లు అనుమానం
- సరిహద్దుల్లో హై అలర్ట్

వాజేడు, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రశాంతంగా ఉన్న పచ్చని పల్లెల్లో అలజడులు రేపిన మావోయిస్టుల కోసం పోలీసులు వేట కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో ఇన్‌ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు ఒకే రోజు ఇద్దరిని హతమార్చడం సంచలనం రేపింది. ఈ దాడుల్లో ఎవరు పాల్గొన్నారనే దాని పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. దాడులకు సూత్రధారి ఎవరు..? మావోయిస్టులు ఎక్కడి నుంచి వచ్చారనే విషయాలను పోలీసులు కనుగొనేందుకు ప్రయత్నిస్తున్నారు. వాజేడు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఈ సంఘటనలు చోటు చేసుకోవడంతో పోలీసులు సైతం నివ్వెరపోయారనే చెప్పొచ్చు. రాష్ట్రంలో మావోయిస్టులు లేరని పలుమార్లు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ప్రకటనలు చేస్తున్న క్రమంలో పోలీస్‌స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఈ దాడులకు పాల్పడి పోలీసులకు మావోయిస్టులు సవాల్ విసిరారు అనే చర్చ జరుగుతోంది. వాజేడు-వెంకటాపురం ఏరియా డిప్యూటీ కార్యదర్శి మ హేందర్ ఈ దాడుల్లో పాల్గొన్నట్లు నిఘా వర్గాలు భావిస్తు న్నాయి. ఇతడితో పాటు యాక్షన్ టీంలు సైతం పాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రెండేళ్ల క్రితమే చత్తీస్‌గడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో శాంతక్క మరణించగా ఇంకా ఆమె పేరిటే మావోయిస్టులు లేఖలను విడుదలు చేస్తున్నారు. ఆమె స్థానంలో ఆ బాధ్యతలను ఎవరు చూస్తున్నారని ఆ కోణంలో పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మహేందర్ ఇప్పటికే పలు దాడులలో కీలకంగా వ్యవహరించినట్లు సైతం పోలీసులు భావిస్తున్నారు. అదేవిధంగా మహేందర్‌తో పాటు ఇంకా ఎవరూ ఈ దాడులకు పాల్పడ్డారు, ఎన్ని రోజు లుగా రెక్కీ నిర్వహించారు అనే కోణంలో పోలీసులు కూపి లాగుతున్నారు.

సరిహద్దుల్లో హై అలర్ట్..

ఇన్‌ఫార్మర్ల నెపంతో ఇద్దరిని మట్టుబెట్టిన మావోయిస్టులు సమీప అడవులకు పారిపోవడంతో పోలీసులు సరిహద్దులో హై అలర్ట్ ప్రకటించినట్లు తెలుస్తుంది. తెలంగాణ-చత్తీస్‌గఢ్ సరిహద్దు అడవులను పోలీసులు జల్లెడ పడుతున్నట్లు సమాచారం. పోలీసులకు ఉన్న నిఘా వ్యవస్థతో అన్ని కోణాల్లో దర్యాప్తును ముమ్మరం చేసినట్లు సమాచారం. మిలిషియా సభ్యులు, మిలిటెంట్ల కదలికలను పోలీసులు అనుక్షణం గమనిస్తూ మావోయిస్టులపై కన్నేసినట్లు తెలుస్తోంది. పోలీసులకు సవాల్‌తో కూడుకున్న విషయం కావడంతో ఈ ఘటన బాధ్యులను పట్టుకునేందుకు పోలీసులు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

టార్గెట్లు అప్రమత్తం..

ఒకే రోజు జంట హత్యలు జరగడంతో మావోయిస్టులు టార్గెట్‌లుగా భావిస్తున్న రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు అప్రమత్తమైనట్లు తెలుస్తుంది. ఒక్కసారిగా అలజడులు రేగడంతో పోలీసులు మిగిలిన టార్గెట్ వ్యక్తులను అప్రమత్తం చేసినట్లు తెలుస్తుంది. స్వగ్రామాల్లో ఉండకూడదంటూ పోలీసులు ఆదేశాలు జారీ చేస్తుండటంతో టార్గెట్ వ్యక్తులు సురక్షిత ప్రాంతాలకు తరలుతున్నట్లు సమాచారం. అభివృద్ధి పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల చెందిన భారీ యంత్రాలను స్టేషన్లకు తరలించేందుకు ఏర్పాట్లను చేస్తున్నట్లు సమాచారం. పంచాయతీ కార్యదర్శి రమేష్, అతని సోదరుడు అర్జున్‌లను మావోయిస్టులు హతమార్చడంతో ఏజెన్సీ ప్రజలు ఒక్కసా రిగా భయాందోళనలకు గురయ్యారు. ఎప్పుడు ఏం జరుగుతు ందోనని ఆందోళనలో మన్యం ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు.

కాళేశ్వరంలో ఘనంగా పూజలు



కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మహదేవపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వరస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి . గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించారు. గోదావరి మాతకు చీర, సారె, కుంకుమ, పసుపు సమర్పించారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మహన్యాసక పూర్వాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. శుభానందదేవి ఆలయంలో అమ్మవారికి కుంకమ పూజలు చేశారు. సరస్వతిదేవి ఆలయంలో పలు ప్రత్యేక పూజలు చేశారు. ఉసిరిక చెట్టు వద్ద లక్ష ముగ్గులు వేసి లక్ష వత్తులతో దీపాలను ముట్టించి బ్రాహ్మణోత్తములను దీపాదానం అందజేశారు.

రామగుండం సీపీ పూజలు

కాళేశ్వరాలయంలో రామగుండం సీపీ శ్రీనివాసులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, పార్వతి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శాలువాతో సన్మానించారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

స్వచ్ఛంద సంస్థలు గ్రామాలకు తరలిరావాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

గోవిందరావుపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛంద సంస్థలు మారుమూల గ్రామీణ ప్రాంతాలకు తరలివచ్చి అంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో గల లక్నవరంలో శనివారం ఆమె కలెక్టర్ టీఎస్.దివాకరతో కలిసి నిర్మాన్ సంస్థ నేతృత్వం లో జిల్లాకు వచ్చిన 50 కార్పొరేట్ సంస్థల ప్రతినిధుల బృందం సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అనేక స్వచ్ఛందసంస్థలు కేవలం నగరాల చుట్టూ ఉన్న ప్రాంతాల అభివృద్ధి వైపే మొగ్గుచూపుతున్నాయని, నిజానికి స్వచ్ఛంద సంస్థల అవసరం ములుగు జిల్లా వంటి మారుమూల ప్రాంతాలకు ఎంతో అవసరమని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలకు రావడం ద్వారా ఒక విభిన్నమైన వాతావరణం ఏర్పడుతుందని, దీంతో గ్రామాలు త్వరగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. మారుమూల ప్రాంతాలపై దృష్టి పెట్టడం వల్ల వెనుకబడిన ప్రాంతాలను ఏవిధంగా అభివృద్ధి వైపు తీసుకెళ్లాలో, స్థానిక యువతకు ఎలాంటి నైపుణ్యశిక్షణ అందించాలో, మహిళలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించాలో అనే విషయాలపై చర్చించే అవకాశం ఉంటుందన్నారు. కలెక్టర్ టీఎస్.దివాకర మాట్లాడుతూ మంత్రి సీతక్క చొరవతో మల్టీ నేషనల్ కంపెనీలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. నిర్మాన్ సంస్థ సీఈవో మయూర్ మాట్లాడుతూ అనేక స్వచ్ఛంద సంస్థలు మండలంలోని రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్బీ నగర్, మాన్యతండాలను పరిశీలించి ఒక అధ్యయనం చేసి ఇక్కడ స్థానిక యువత, మహిళలు, ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయనే అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీడీవో జవహర్‌రెడ్డి, ఎంపీవో శరత్, కార్యదర్శి స్వర్ణ, నిర్మాన్ సంస్థ, ఇతర కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతుకు గాయాలు

మహబూబాబాద్ రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ప్రమావశాత్తు విద్యుదాఘాతానికి గురై రైతుకు తీవ్ర గాయాలైన సంఘటన మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... ముడుపుగల్ గ్రామానికి చెందిన రైతు జెరిపోతుల యాకయ్య తనకున్న మూడున్నర ఎకరాల వ్యవసాయ భూమిలో వరి పంటను సాగు చేశాడు. పంటను వరి మిషన్‌తో కోయించేందుకు ఉదయం పొలం వద్దకు వెళ్లాడు.

విద్యుత్ తీగలు కిందకు వెలాడుతుండడంతో పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బంద్ చేసేందుకు వెళ్లాడు. దానిని బంద్ చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురి కావడంతో రెండు చేతులు, శరీరంపై తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 ద్వార జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం యాకయ్య ఐసీయూలో చికిత్సపొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జెరిపోతుల వెంకన్న, సుధగాని కృష్ణ, చింతల వెంకన్నతో పాటు మరో 50 మంది రైతులు యాకయ్యను పరామర్శించారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ

- డౌన్ డౌన్ అంటూ ఆదివాసీలు నినాదాలు
- రమేష్, అర్జున్ హత్యలపై ప్రజా సంఘాలు స్పందించాలని డిమాండ్
- బాధిత కుటుంబాలకు ఎస్పీ పరామర్శ


ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీలు

ఏటూరునాగారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టుల దుశ్చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శనివారం ఏటూరునాగారంలో ఆదివాసీలు, ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులకు ఇన్‌ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారన్న నెపంతో ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పెనుగోలు కాలనీకి చెందిన పంచాయతీ కార్యదర్శి ఉయిక రమేష్, అతడి పెదనాన్న కుమారుడైన ఉయిక అర్జున్‌ను గురువారం అర్ధరాత్రి మావోయిస్టులు గొడ్డళ్లు, కత్తులతో దాడి చేసి హతమార్చిన విషయం తెలిసిందే. ఇందుకు నిరసనగా మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆది వాసీ సంఘాల నాయకులు, ఆదివాసీలు, వివిధ గొత్తికోయగూడాలకు చెందిన గొత్తికోయలు ముందుగా ప్లాకార్డులు చేత పట్టుకొని సుమారు 2 వేల మందితో మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం నుంచి వై-జంక్షన్ మీదుగా బస్టాండ్ వరకు భారీ నిరసన ర్యాలీని చేపట్టారు. అనంతరం బస్టాండ్‌లో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. మావోయిస్టుల పోరాటం అంటే.. అమాయక ఆదివాసీలను చంపడమేనా..? అని.. మావోయిస్టులు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ఉయిక రమేష్, అర్జున్‌లను హతమార్చడం అమానుషం అని, అర్జున్, రమేష్ హత్యలపై వెంటనే ప్రజా సంఘాల నాయకులు స్పందించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా మావోయిస్టులు డౌన్.. డౌన్.. అంటూ నినాదాలు చేస్తూ సంఘటిత నిరసన తెలిపారు. ఆదివాసీలపై హత్యాకాండ ఆపాలని, మావోయిస్టుల ఆయుధం వద్దని, అక్షరం ముద్దు, పోరాటం ముసుగులో అమాయకులను బలి చేయొద్దంటూ దాడులు వీడాలని కోరారు. అదేవిధంగా గిరిజనులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మావోయిస్టులు నిత్యం అమాయక గిరిజనులను బలి చేస్తున్నారని మండిపడ్డారు. ఇది పోరాటమా.. లేక అమాయక ఆదివాసీలను చంపడమా ? అని ప్రశ్నించారు. ఈ సంఘటనపై ప్రజా సంఘాల మద్దతు కోరుతూ ఆదివాసీలు పెద్ద ఎత్తున తమ ఆందోళనను ప్రదర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మావోయిస్టుల చేతిలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, ఎల్లవేళలా అండగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీ మహిళా సంఘాలు, ఆదివాసీలు 2 వేల మంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

దోషులను కఠినంగా శిక్షిస్తాం ▸▸ ములుగు ఎస్పీ శబరీష్

వాజేడు (ఆంధ్రజ్యోతి): ఇన్‌ఫార్మర్ల నెపంతో హత్యకు గురైన బాధిత కుటుంబాలను జిల్లా ఎస్పీ శబరీష్ శనివారం పరామర్శించారు. మండల కేంద్రంలోని పెనుగోలు కాలనీలో నివాసం ఉంటున్న పంచాయతీ కార్యదర్శి ఉయిక రమేష్, ఉయిక అర్జున్‌లను గురువారం అర్ధరాత్రి మారణా యుధాలతో వచ్చిన దారుణంగా హతమార్చారు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో ఆ బాధిత కుటుంబాలను జిల్లా ఎస్పీ పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు మనో ధైర్యం కల్పించి కొంత మేర ఇరు కుటుంబాలకు నగదు సాయం అందించారు. మీకు జరిగిన నష్టాన్ని ఎవరూ పూడ్చలేనిదంటూ నిందితులు ఎవరైనా కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. ప్రభుత్వం తరుపున వచ్చే పరిహారంను, ఉద్యోగాలను త్వరగా వచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. చదువుకుంటున్న పిల్లలను దగ్గరకు తీసుకొని వారి చదువులు నిమిత్తం పోలీసుల అండగా ఉంటారని హామీ ఇచ్చారు. భర్తలను కోల్పోయిన ఇరువురు భార్యలు ఎస్పీ ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన వెంట వెంకటాపురం సీఐ కుమార్, వాజేడు ఎస్సై రుద్రారపు హరీ్‌షలు ఉన్నారు.


అర్జున్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్పీ శబరీష్

కాల సర్పదోష నివారణ పూజలు

మహదేవపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో కార్తీక మాసం శనివారం పురస్కరించుకుని ఆలయంలో కాలసర్ప దోషం, నవగ్రహ, లక్ష పత్రి, లక్ష వత్తులు, పలు ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. ఉదయం నుండే గోదావరిలో కార్తీక స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. దూర ప్రాంతాల నుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.


ముక్తీశ్వరాలయంలో కాలసర్ప దోష నివారణ పూజలు చేస్తున్న భక్తులు


ఇరిగేషన్ అధికారులతో సమీక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.571.57 కోట్ల నిధులు

కాటారం, నవంబరు 23:కాటారం డివిజన్‌లోని 63గ్రామాలకు తాగునీరు, 45వేల ఎకరాల కు సాగునీరు అందించడానికి చేపట్టిన చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రూ.571.57 కోట్ల మేర నిధులకు ప్రభుత్వం పరిపాలన అనుమతి ఇచ్చింది. హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని జలసౌధలో శనివారం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈఈ యాదగిరి, ఇతర అధికారుల సూచనల మేరకు స్టేజ్-1పంప్ హౌస్ వద్ద గోదావరి నీటి ప్రవాహంలో ఇసుకను అడ్డుకునేందుకు హెచ్ ఆర్(హెడ్ రెగ్యులేటర్)నిర్మాణానికి అనుమతి వచ్చింది. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. స్టేజ్-1 పంప్‌హౌస్ పరిధిలోని ఎర్రచెరువు, మందిరం చెరువు, గారెపల్లి కొత్త చెరువు, ఊర చెరువుల పునరుద్ధరణ పనులు పూర్తి చేసి డిసెంబర్ 5న డ్రై రన్, 2025మార్చి 1న వెట్ రన్ చేపట్టడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు అధికారులు తెలిపారు.

పిచ్చి కుక్క స్వైర విహారం

ఐదుగురికి గాయాలు

మరిపెడ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఓ పిచ్చి కుక్క మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని కార్గిల్ సెంటర్లో స్వైరవిహారం చేసి ఐదుగురిని గాయపర్చిన సంఘటన శనివారం జరిగింది. పట్టణానికి చెందిన మేరుగు సంజీవ (జర్నలిస్ట్), భానోత్ నాగులు, మాలోత్ అనిల్, ధరావత్ కొమురెల్లి, దురా ప్రసాద్ ఆ కుక్క కాటుకు గురై స్థానిక పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు.

పట్టణంలోని పలు కాలనీలలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నా మునిసిపాలిటీ అధికారులకు గింత పట్టింపులేదని స్థానికులు వాపోతున్నారు. కుక్కల బెడదను నివారించాలని కోరుతున్నారు.

ఇల్లు కూల్చిన ఘటనలో 50 మందిపై కేసు

దేవరుప్పుల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇల్లు కూల్చిన ఘటనలో 50 మందిపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ కథనం ప్రకారం.. కామారెడ్డిగూడెంకు చెందిన చింత అబ్బసాయిలు భార్య, కుమార్తె ఉన్నారు. కుమార్తె వివాహం జరగ్గా, ఏడాది క్రితం తన అల్లుడు నాగరాజును చంపిన కేసులో అబ్బసాయిలు నిందితుడు. ఈ కేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చి, కరుణాపురం వద్ద భార్య, కూతురుతో కలిసి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. కుటుంబ సర్వేలో నేపథ్యంలో గురువారం అతడు స్వగ్రామానికి వచ్చాడు. అబ్బసాయిలు దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో అదే కులానికి చెందిన కొందరు అల్లుడిని చంపిన నీవు గ్రామంలో రావొద్దంటూ హెచ్చరించారు. దాంతో అదేరోజు అతడు వెళ్లిపోయాడు. మరుసటి రోజు (శుక్రవారం) అతడి ఇల్లు కొంత భాగాన్ని కూల్చారు. సమాచారం అందుకున్న అబ్బసాయిలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శనివారం 50మందిపై కేసు నమోదు చేశారు.


కూల్చి వేసిన అబ్బసాయిలు ఇల్లు

రామప్పను సందర్శించిన విదేశీయులు

వెంకటాపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న గయానా దేశానికి చెందిన 15మంది జర్నలిస్టులు శిక్షణలో భాగంగా శనివారం మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ముందుగా వారు రామలింగేశ్వరస్వామిని దర్శించుకోగా అర్చకులు హరీష్‌శర్మ, ఉమాశంకర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలోని శిల్పకళా సంపదను వీక్షించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్‌కుమార్ ద్వారా ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సరస్సు వద్దకు చేరుకుని బోటింగ్ చేశారు. వారి వెంట ఎంసీహెచ్ఆర్‌డీ అధికారులు వసంతలక్ష్మి, రవి, ఎస్సై జక్కుల సతీష్, ఆర్ఐ రమేష్ తదితరులు ఉన్నారు.


ఆలయ విశిష్టతను తెలుసుకుంటున్న విదేశీయులు

వైభవంగా వేంకటేశ్వరుడి వార కల్యాణం


చిలుపూర్ గుట్ట ఆలయం స్వామి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

చిలుపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని చిలుపూర్ గుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి వార కల్యాణం శనివారం వైభవంగా జరిగింది. పూజారులు కృష్ణమాచార్యులు, రవీందర్ శర్మ, రంగాచార్యుల వేంకటేశ్వర స్వామి - పద్మావతి అమ్మవార్ల కల్యాణ తంతునిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్, ఆలయ అభివృద్ధి శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈవో బాగం లక్ష్మీప్రసన్న, మాజీ ధర్మకర్త సంగోజు మోహనాచారి, గుల్లపల్లి శ్రీనివాస్ - భవాని తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రత్యేక పూజలు

వేంకన్న ఆలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) స్వరూపరాణి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత శనివారం ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీపీవో రంగాచారి, ఎంపీవో శ్రీపాద మధుసూదన్, కార్యదర్శి శశిధర్‌రెడ్డి, కే మోహన్ తదితరులు ఉన్నారు.

ట్రస్టు బోర్డు చైర్మన్‌గా శ్రీధర్‌రావు

బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్‌గా పల్లగుట్టకు చెందిన కాంగ్రెస్ నాయకుడు పొట్లపల్లి శ్రీధర్‌రావు నియమితులయ్యారు. శనివారం దేవాదాయ శాఖ కమిషనర్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. శ్రీధర్‌రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో దేవస్థానం చైర్మన్‌గా నియమించిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు, దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు.


శ్రీధర్‌రావు

కనుల పండువగా సాగుతున్న బ్రహ్మోత్సవాలు

నేడు లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

జఫర్‌గఢ్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : భక్తుల కొంగు బంగారంగా ప్రసిద్ధి చెందిన జఫర్‌గఢ్‌లోని వేల్పుగొండ లక్ష్మీనర్సింహస్వామి బ్రహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శనివారం స్వామి వారి కొండ దిగువన గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో కుంభస్థాపన, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం లోక కల్యాణార్థం సుదర్శనారసింహ హోమం నిర్వహించారు. ఆదివారం స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారని ధార్మిక మండలి ప్రతి నిధులు తెలిపారు. వేడుకల్లో పండితులు తయ్యాల కృష్ణమాచార్యులు, పొడిచేటి శ్రీనివాసాచార్యులు, వెంకటాచార్యులు, ఆలయాల అభివృద్ధి కమిటి చైర్మన్ మంచాల ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులు అన్నెబోయిన భిక్షపతి, సొసైటీ మాజీ చైర్మన్‌లు సిహెచ్. కృష్ణమూర్తి, కుల్ల మోహన్‌రావు, కమిటీ ప్రతినిధులు కన్న సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


యాగ క్రతువు నిర్వహిస్తున్న వేద పండితులు, భక్తులు

ఓరుగల్లు రైలు.. యమ స్పీడు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైల్వే అభివృద్ధికి వేగంగా అడుగులు

- కాజీపేట రైల్వే స్టేషన్‌కు డివిజన్ హోదాకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- కాజీపేటలోనే కోచ్ ఫ్యాక్టరీకి ఏర్పాటునకు ఇప్పటికే అనుమతి
- కొత్త రైల్వే మార్గాలకు నిధుల విడుదల

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

దక్షిణ భారతదేశ రైల్వేకు ముఖద్వారంగా ఉన్న కాజీపేట రైల్వే జంక్షన్ రూపురేఖలు మారనున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఓరుగల్లు వాసులు ఎదురుచూస్తున్న కోచ్ ఫ్యాక్టరీతో పాటు రైల్వే డివిజన్ ఏర్పాటుపై అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ పనులు వేగంగా జరుగుతుండగా, కోచ్ ఫ్యాక్టరీ, డివిజన్ హోదాతో రైల్వేమ్యాప్‌లో కాజీపేటకు ప్రత్యేక గుర్తింపు రానుంది. అలాగే కాజీపేట జంక్షన్ నుంచి కొత్తగా రైల్వేలైన్లు, కొత్తగా ట్రయాంగిల్ పట్టాల ఏర్పాటుకు కసరత్తు చేస్తుండటంతో ప్రయాణికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వీటితో పాటు కొత్త ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. దీంతో భూపాలపల్లి, మేడారం మీదుగా కొత్తగా రైల్వే లైన్ రానుంది. తెలంగాణలో అతిపెద్ద రెండో రైల్వే జంక్షన్‌గా ఉన్న కాజపేట నుంచి ఇక కొత్త రైళ్లు, మరిన్ని వర్క్‌షాపులు రానుండటంతో రైల్వే ఉద్యోగులు, ప్రయాణికుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

అతిపెద్ద రెండో జంక్షన్ కాజీపేట

కాజీపేట మీదుగా సెంట్రల్ ఇండియా, నార్త్ ఇండియా ధృవాలను కలిసే రైల్వే మార్గం కాజీపేట జంక్షన్. కాశీ నుంచి కన్యాకుమారి, చెన్నై నుంచి కోల్‌కత్తా, హైదరాబాద్ నుంచి ఢిల్లీ వరకు ఎక్కడికి వెళ్లాలనుకున్నా.. కాజీపేట రైల్వేస్టేషన్ మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. దక్షిణ మధ్య రైల్వేలో అత్యధిక అదాయం వచ్చే కాజీపేట.. తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జంక్షన్‌గా ఉంది. కాజీపేట, వరంగల్ రైల్వే స్టేషన్ మీదుగా ప్రతీరోజు సుమారు 200కు పైగా గూడ్స్, ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి. వీటితో పాటు భూపాలపల్లి, రామగుండం, గోదావరిఖని, మణుగూరు, కొత్తగూడెంతో పాటు బల్లార్షా తదితర ప్రాంతాల నుంచి బొగ్గు రవాణా, సరుకుల రవాణా కాజీపేట రైల్వే స్టేషన్ మీదుగానే సాగుతుంటాయి. ఎక్కువ అదాయం వచ్చే జంక్షన్‌లలో కాజీపేట ప్రథమ స్థానంలో నిలుస్తోంది.

డివిజన్ హోదాకు రైల్వేశాఖ సై

ఉత్తర, దక్షిణ ధృవాలను కలిపే కాజీపేట జంక్షన్‌కు ఇక మహర్దశ పట్టనుంది. 30ఏళ్లకుపైగా కాజీపేటను డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ ఎట్టకేలకు సాకారం కాబోతోంది. ప్రస్తుతం సికింద్రాబాద్ కేంద్రంగా దక్షిణమధ్య రైల్వే జోన్ పని చేస్తోంది. ఈ జోన్‌లో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ (మహరాష్ట్ర), ఏపీలోని గుంతకల్, విజయవాడ, గుంటూరు రైల్వే డివిజన్‌లు ఉన్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒత్తిడితో విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ జోన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో రైల్వేజోన్ కొనసాగాలంటే కనిష్టంగా మూడు డివిజన్లు ఉండాలి. ప్రస్తుతం సికింద్రాబాద్ కేంద్రంగా సౌత్ సెంట్రల్ రైల్వే జోన్‌లో గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్‌లతో విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ జోన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇక మహారాష్ట్రలోని నాందేడ్ డివిజన్‌ను ముంబయి కేంద్రంగా ఉన్న సెంట్రల్ రైల్వేజోన్‌లో కలపనున్నారు. దీంతో సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న సౌత్ సెంట్రల్ జోన్‌లో సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్‌లు మాత్రమే మిగులుతున్నాయి. రైల్వే నిబంధనల ప్రకారం మూడు డివిజన్‌లు లేకపోతే డివిజన్ హోదా రద్దవుతుంది. ఈ నేపథ్యంలో రైల్వేశాఖకు కాజీపేటను డివిజన్‌గా మార్చి సికింద్రాబాద్ దక్షిణమధ్య రైల్వేజోన్‌లో కలపాలని నిర్ణయించారు. దీంతో మూడు డివిజన్‌లతో సౌత్ సెంట్రల్ జోన్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో రైల్వేశాఖ అధికారుల ఆదేశాలతో దక్షిణ మధ్య రైల్వేశాఖ అధికారులు రంగంలోకి దిగి కాజీపేట డివిజన్‌కు హద్దులను నిర్ణయిస్తున్నారు. దీంతో హైదరాబాద్ వైపు భువనగిరి - ఆలేరు, ఢిల్లీ వైపు బల్లార్షా, వరంగల్ నుంచి విజయవాడ వైపు కొండపల్లి, మణుగూరు - సత్తుపల్లి సెక్షన్‌ను హద్దులుగా ఖరారు చేయనున్నారు. వచ్చే బడ్జెట్ నాటికి కాజీపేట పూర్తిస్థాయిలో రైల్వే డివిజన్‌గా రూపాంతరం చెందనుంది.


కాజీపేట రైల్వే స్టేషన్

అయితే దక్షిణ, ఉత్తర ధృవాలను కలిపే రైల్వేమార్గం అయినప్పటికీ ఇక్కడ ట్రయాంగిల్ ప్లాట్‌ఫారాలు లేవు. దీంతో ఢిల్లీ నుంచి చెన్నై, ఢిల్లీ నుంచి హైదరాబాద్ వెళ్లే ప్లాట్‌ఫారాలపై నిలిపే అవకాశం లేకుండాపోతోంది. డివిజన్ హోదాతో ట్రయాంగిల్ ప్లాట్‌ఫారాలతో పాటు ఇక్కడి నుంచే కొత్తగా రైళ్లను నడిపించే అవకాశం ఉంది. ప్రస్తుతం 5వేల మంది వరకు రైల్వే ఉద్యోగులు ఉండగా, డివిజన్ ఏర్పాటుతో రెండింతలు ఉద్యోగుల సంఖ్య పెరగనుంది.

కొత్త లైన్లతో పెరగనున్న కనెక్టివిటీ

ఓరుగల్లులో రైల్వే కనెక్టివిటీ పెంచేందుకు రైల్వేశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం నుంచి భూపాలపల్లి, రామప్ప, మేడారం మీదుగా మణుగూరు వరకు సుమారు రూ.4,100కోట్ల అంచనా వ్యయంతో 207కిలోమీటర్ల రైల్వేలైన్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే మట్టి సేకరణ టెస్టింగులు పూర్తి చేసిన అధికారులు, రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. ఈలైన్ నిర్మాణం పూర్తైతే బొగ్గు రవాణాతో పాటు మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు రైల్ కనెక్టివిటీ పెరగనుంది. అలాగే యునెస్కో గుర్తింపు పొందిన రామప్పకు సైతం వచ్చే పర్యాటకులకు రైల్ సౌకర్యం ఏర్పడనుంది.

అలాగే మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్ నుంచి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ వరకు 105కి.మీ. రైల్వేలైన్. ఈ ప్రాజెక్టు కోసం రైల్వే శాఖ రూ.2,100కోట్ల అంచనాలతో డీపీఆర్ తయారు చేసింది. ఈ లైన్‌తో హైదరాబాద్, విజయవాడ, చెన్నై, న్యూఢిల్లీకి అనుసంధానమవుతుంది. అలాగే డోర్నకల్ నుంచి గద్వాల వరకు 296కిలోమీటర్ల రైల్వేలైన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ లైన్‌కోసం రూ.5వేలకోట్లతో అంచనాలను రూపొందించింది. ఈ లైన్‌తో వరంగల్ మీదుగా హైదరాబాద్, విజయవాడ సాగే లైన్‌తో మహబూబ్‌నగర్ మీదుగా హైదరాబాద్, బెంగుళూరు లైన్‌ను అనుసంధానం చేసేందుకు డోర్నకల్-గద్వాల లైన్ ఏర్పాటు చేస్తున్నారు.

కీలకమైన రెండు మార్గాలను అనుసంధానంతో పాటు కొత్తగా రైల్వేలైన్ లేని ప్రాంతాలకు కూడా రైల్వే కనెక్టివిటీ పెరుగుతుంది. అలాగే కాజీపేట(నష్కల్)- కరీంనగర్ మధ్య రూ.464కోట్ల అంచనా వ్యయంతో 62కి.మీ. రైల్వేలైన్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో హనుమకొండ - కరీంనగర్ మధ్య దూర భారం తగ్గటంతో పాటు గ్రానైట్ పరిశ్రమకు అనుకూలంగా మారనుంది. అయితే కాజీపేట - భూపాలపల్లి లైన్ మాత్రమే ఇంకా పట్టాలెక్కాల్సి ఉంది. మొత్తానికి కొత్త రైల్వే కనెక్టివిటీతో పాటు డివిజన్ హోదా, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో కాజీపేట జంక్షన్ కొత్తరూపు సంతరించుకోనుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

కోచ్ ఫ్యాక్టరీకి గ్రీన్ సిగ్నల్

రైల్వేశాఖ కాజీపేట జంక్షన్‌పై వరాలు కురిపిస్తోంది. ఇప్పటికే కాజీపేటలో డీజిల్ లోకోషెడ్స్, ఎలక్ట్రిక్ లోకోషెడ్స్ ఉన్నాయి. 150కి పైగా డబ్ల్యుఏజీ-7 ఎలక్ట్రికల్ లోకోలను నిలుపుదల చేసే సామర్థ్యం ఉంది. వీటితో పాటు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసింది. 2023 జూలై 8వ తేదీన కాజీపేటలో 160 ఎకరాల్లో రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వయంగా భూమి పూజ నిర్వహించారు. 2025లోగా పూర్తయ్యేలా రూ.521కోట్లతో ఈవ్యాగన్ పరిశ్రమను ఏర్పాటు చేశారు. పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే దీనిపై ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. 55ఏళ్లకుగా పైగా కోచ్ ఫ్యాక్టరీ కోసం డిమాండ్ చేస్తుంటే.. వ్యాగన్ తయారు ఫ్యాక్టరీ ఇవ్వటంపై ఓరుగల్లు వాసులు నారాజ్ అయ్యారు. దీంతో ఇటీవల కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కాజీపేటలో వందేభారత్ రైళ్లకోచ్‌లను కాజీపేటలో తయారు చేస్తామని ప్రకటించారు. దీంతో కోచ్ ఫ్యాక్టరీ కూడా కాజీపేటలో ఏర్పాటుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందనే వ్యాఖ్యలు వినబడుతున్నాయి. ప్రస్తుతం ఉన్న వ్యాగన్ తయారీ ఫ్యాక్టరీని అప్‌గ్రేడ్ చేసి కోచ్ ఫ్యాక్టరీగా మార్చనున్నారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఓరుగల్లువాసులు ఎదురుచూస్తున్న కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్ హోదా కాజీపేటకు వస్తుండటంతో హర్షం వ్యక్తమవుతోంది.


క్రీడా పోటీల ప్రారంభంలో మాట్లాడుతున్న అంతర్జాతీయ స్థాయి జిమ్నాస్ట్ అరుణరెడ్డి


వాలీబాల్‌లో తలపడుతున్న క్రీడాకారులు

గ్రామీణ క్రీడాకారులు ఒలంపిక్స్‌లో ఆడాలి

- అంతర్జాతీయ జిమ్నాస్ట్ బుద్ధ అరుణరెడ్డి
- జేఎన్ఎస్‌లో అట్టహాసంగా ప్రారంభమైన క్రీడలు
- వాలీబాల్ విజేత పడిగాపూర్, త్రోబాల్ విజేత కమలాపూర్

వరంగల్ స్పోర్ట్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ స్థాయి నుంచి క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని పట్టుదలతో సాధన చేస్తూ ఒలంపిక్స్ పాల్గొనేలా క్రీడాకారులు కృషి చేయాలని అంతర్జాతీయ జిమ్నాస్ట్ బుద్ధ అరుణరెడ్డి కోరారు. ఈషా ఫౌండేషన్ కోయంబత్తూర్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జేఎన్ఎస్ వాలీవాల్ కోర్టులో మొదటి లెవల్ క్లస్టర్ (జిల్లా) స్థాయి మెన్ వాలీబాల్, ఉమెన్ త్రోబాల్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మెల్‌బోర్న్‌లో ప్రపంచ జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన, అంతర్జాతీయ జిమ్నాస్ట్ బుద్ధ అరుణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండే విధంగా వారి తల్లిదండ్రులు పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈషా ఫౌండేన్ క్రీడా పోటీల ఆర్గనైజర్ మిట్టపల్లి వేణుగోపాల్ మాట్లాడుతూ.. మరుగునపడుతున్న గ్రామీణ క్రీడలకు పునరుజ్జీవం పోసేందుకు ఈషా ఫౌండేన్ ఆధ్వర్యంలో ఏటా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్లస్టర్, (జిల్లా) రాష్ట్ర, జాతీయ స్థాయిలో పురుషులకు వాలీవాల్, మహిళలకు త్రోబాల్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించడంతో పాటు మొత్తంగా రూ.కోటి నగదు ప్రోత్సాహకాలు, ట్రోఫీలను అందిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 ఏళ్ల నుంచి 80ఏళ్ల వయస్సులోపు మహిళలకు త్రోబాల్ క్రీడాంశాల్లో ఒక్క రోజు పాటు పోటీలు నిర్వహించామన్నారు. త్రోబాల్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్టును రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. పురుషుల వాలీబాల్ క్రీడలో 22 జట్లు పాల్గొన్నాయన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చాటిన జట్లు డిసెంబర్ 28న ఈషా యోగా కేంద్ర కోయంబత్తూర్‌లో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ఫైనల్ పోటీలకు ఎంపిక చేస్తారన్నారు.

కాగా, ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ క్రీడాకారులు వయస్సుతో సంబంధం లేకుండా గెలుపే లక్ష్యంగా క్రీడల్లో దూసుకుపోయారు. గ్రామీణ క్రీడలుగా ప్రాచుర్యంలో ఉన్న గోనె సంచుల దూకుడు, సైకిల్‌టైర్ పరిగెత్తించడం, లెమన్ స్పూన్ క్రీడలు మహిళకు ప్రత్యేకంగా నిర్వహించి ఇందులో ప్రావీణ్యం పొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. గ్రామీణ స్థాయి పురుషుల వాలీబాల్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో పడిగాపూర్ ప్రథమ స్థానం, నీరుకుళ్ల ద్వితీయ, రాంపూర్ తృతీయ, తీగరాజుపల్లి జట్లు చతుర్థస్థానాల్లో నిలిచాయి. మహిళ త్రోబాల్‌లో కమలాపూర్ ప్రథమ స్థానం, శాయంపేట ద్వితీయ, అంబాల తృతీయ, పెద్దపెండ్యాల చతుర్థ స్థానాల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా హంటర్‌రోడ్డులోని పీఎస్‌పీ కళానిలయానికి చెందిన చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. క్లస్టర్ (జిల్లా) స్థాయిలో విజయం సాధించిన జట్లకు ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు నాగార్జునరెడ్డి బహుమతులను, నగదు పురస్కారాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈషా ఫౌండేషన్ సభ్యులు శిరిష, సింధు, డాక్టర్ రమాకాంత్, యశ్వంత్, త్రోబాల్ కోచ్ అన్వర్‌పాషా, డీఎస్ఏ వాలీబాల్ కోచ్ జీవన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాడెద్దుకు కన్నీటి వీడ్కోలు


ఇనుగుర్తిలో కాడెద్దుకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న రైతు కుటుంబం

ఇనుగుర్తి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయంలో రైతుకు తోడుగా ఉండే ఎడ్లతో కుటుంబ సభ్యుల మాదిరిగా ప్రత్యేక అనుబంధం ఉంటుంది. అలాంటి ఎద్దు ఆకస్మికంగా ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆ రైతు కుటుంబం తల్లడిల్లిపోయింది. తమ కుటుంబ సభ్యుడు మృతి చెందినట్లుగా భావిస్తూ సంప్రదాయ పద్ధతిలో ఎద్దుకు అంత్యక్రియలు నిర్వహించిన ఉదంతం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఇనుగుర్తి గ్రామానికి చెందిన అనుగుల నర్సయ్య-నిర్మల రైతు దంపతులకు రెండు కాడెడ్లు ఉన్నాయి. తాము కౌలుకు తీసుకున్న భూమిలో మొక్కజొన్న విత్తనాలు వేసేందుకు చెల్క దున్ని భోజన విరామంలో బావిపక్కనే గడ్డివాము వద్ద ఎడ్లను శనివారం కట్టేశారు. పక్కనే ఉన్న బావిలోకి ప్రమాదవశాత్తు ఒకఎద్దు జారి పడిపోయింది. ఈ ఎద్దుకు కట్టిన తాడు అలాగే ఉండడంతో బావిలోకి జారిన ఎద్దు మృతి చెందింది. విషయం తెలుసుకున్న రైతు కుటుంబం ఎద్దు మృతితో రోదించారు. చెల్క వద్దనే హిందూ సంప్రదాయ పద్ధతిలో ఎద్దుకు అంత్యక్రియలు నిర్వహించారు. రూ. 60 వేల విలువైన ఎద్దు ప్రమాదవశాత్తు కోల్పోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆ రైతు దంపతులు కోరారు.

చలికాలంలో.. వాకింగ్

- దీర్ఘకాలిక వ్యాధులకు నడక దివ్యౌషధం
- వింటర్‌లో అవసరమంటున్న నిపుణులు
- అసోసియేషన్లుగా ఏర్పడుతున్న వాకర్లు
- ఆరోగ్యంతో పాటు పొదుపు పైన దృష్టి



రఘునాథపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యమే మహా భాగ్యం.. అనే సూత్రాన్ని అందరూ నమ్ముతారు. కానీ కొందరే ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వాకింగ్, వ్యాయామంతో పాటు ఆహార నియమాలు లాంటివి పాటిస్తుంటారు. ప్రస్తుతం మారుతున్న కాలమాన పరిస్థితులతో చాలామంది వాకింగ్‌పై దృష్టిపెడుతున్నారు. ఒకప్పుడు పట్టణ ప్రాంతాల వారు మాత్రమే మార్నింగ్‌వాక్ చేస్తూ కనిపించే వారు. కానీ ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ వాకింగ్‌పై శ్రద్ధ పెరిగింది. యోగ గురువులు, వైద్య నిపుణులు చెబుతున్న సూచనలను పాటిస్తూ వాకింగ్‌తో దీర్ఘకాలిక వ్యాధులను దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే వానాకాలం, ఎండాకాలంలో కంటే చలికాలంలో ఉదయం లేదా సాయంత్రం వాకింగ్ చేయడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.

చలిలో వాకింగ్ చేయడం వల్ల బిగుసుకు పోయిన కండరాలు, నరాల్లో ఉత్తేజం వస్తుందని, క్యాన్సర్, మధుమేహం, గుండె జబ్బులు తగ్గుతాయని, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని, స్థూలకాయం, రక్తపోటు, కొవ్వు లాంటివాటికి పరిష్కారం దొరుకుతుందని చెబుతున్నారు. ప్రతి రోజు నడవడం వల్ల పక్షవాతం వచ్చే అవకాశాలు 50శాతం వరకు తగ్గడంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని, నిద్రలేమితో బాధ పడే వారికి ఉపశమనం కలుగుతుందని, మహిళల్లో 70 శాతం డిప్రెషన్ తొలుగుతుందని, ఛాతిక్యాన్సర్ రాకుండా ఉంటుందని వివరిస్తున్నారు. వాకింగ్, వ్యాయామంతో పాటు సమతుల ఆహారం కూడా తీసు కోవాలని సూచిస్తున్నారు. ఇక వాకింగ్ చేయడానికి 15నిమిషాల ముందు నీరు తాగాలని, టీ, కాఫీల లాంటివి తీసుకోవద్దని వైద్యులు, నిపుణులు సూచిస్తున్నారు. ఎంతో మంది వాకర్లు అసోసియేషన్లుగా ఏర్పడి ఆదర్శంగా నిలుస్తున్నారు. 20 నుంచి 30 మంది వాకర్స్ కలిసి అసోషియేషన్ ఏర్పాటు చేసుకుని, నెలకు రూ. 500 చొప్పున పొదుపు కూడా చేసుకుంటున్న వారున్నారు.

Sunday SPECIAL

ఆరు పదుల వయస్సులోనూ నడుస్తున్నా..



నేను సుమారు 26 సంవత్సరాల నుంచి రోజూ ఉదయం గంట నుంచి గంటన్నర పాటు వాకింగ్ చేస్తున్నా. వెల్ది గ్రామం నుంచి రఘునాథపల్లి వరకు నడుస్తాను. వాకింగ్ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నా. శరీరం ఎంతో ఉల్లాసంగా..ఉత్సాహంగా ఉంటుంది. నా వంతుగా వాకర్స్‌కు అవసరమైన వ్యాయామ చిట్కాలతో పాటు యోగసనాలను నేర్పుతున్నా. చలికాలంలో వాకింగ్, వ్యాయామం చేయడం మరింత మంచిది.

-రంగు యాదగిరి, రిటైర్డు ఉద్యోగి, వెల్ది

నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం



ఆరు సంవత్సరాల నుంచి వాకింగ్ చేస్తున్నా. చలికాలంలో మామూలు రోజుల కన్నా ఎక్కువ వ్యాయామం చేసే అవకాశం ఉంటుంది. నడకతో శరీరంలో పేరుకుపోయిన చెడు కొవ్వులను తగ్గించుకునే వీలు కలుగుతుంది. చలికాలంలో రోజూ ఉదయం గంటన్నర పాటు వాకింగ్ చేస్తా. అలాగే వ్యాయామం చేయడం వల్ల మానసిక ఒత్తిడి తొలగి ప్రశాంతంగా ఉండగలుగుతున్నాను. మేము వాకర్స్ అసోషియేషన్ ఏర్పాటు చేసుకున్నాం.

నీలం ఐలేష్, ఎన్పీడీసీఎల్ ఉద్యోగి, రఘునాథపల్లి

నడక విలువ తెలిసి..



సుమారు 13 సంవత్సరాలుగా నిత్యం ఉదయం పూట గంటన్నర పాటు సుమారు నాలుగు కిలోమీటర్ల వరకు నడుస్తున్నా. ఇలా నడవడం వల్ల రోజంతా శరీరం హుషారుగా ఉండడంతో పాటు ఇప్పటీ వరకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యంగా ఉన్నా.

శాత్రాసి చిలుపూర్, రెవెన్యూ ఉద్యోగి-రఘునాథపల్లి

ఉచిత విద్యుత్‌తో కేయూకు లబ్ధి

- నెలకు రూ.17 లక్షల మేర బిల్లుల ఆదా
- హర్షం వ్యక్తం చేస్తున్న వర్సిటీ వర్గాలు

కేయూ క్యాంపస్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు, కళాశాలకు, విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ ప్రకటించడంతో కాకతీయ యూనివర్సిటీకి లబ్ధి చేకూరనుంది. కేయూకు ప్రతీ నెల రూ.17లక్షల పైచికులుకు కరెంట్ బల్లు వస్తోంది. జనవరి-మే ఎండాకాలం సమయంలో ఏకంగా రూ. 25లక్షల మేరకు వస్తోందని వర్సిటీ అధికారులు చెబుతున్నారు. వర్సి టీలో డబ్బులు లేకపోవడం, వరుస నెలవులు వచ్చినట్లయితే అపరాధ రుసుము సైతం విద్యుత్ అధికారులు నెలకు రూ. 5వేలకు పైగా అదనంగా బాదుతారని చెబుతున్నారు.

అయితే రాష్ట్ర ప్రభుత్వం గత సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జీవో నెంబరు 20 విడుదల చేసి రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు ఉచితవిద్యుత్ ప్రకటించడంతో వర్సిటీకి విద్యుత్‌బిల్లు కష్టాలు తప్పనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీకి బ్లాక్ గ్రాంట్‌ను తక్కువచేయడంతో వర్సిటీ పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న సమయంలో విద్యుత్ బిల్లులు లేకుండా ఉచిత విద్యుత్ విద్యుత్‌ను అందించడంతో వర్సిటీకి కాస్త ఆర్థిక ఉపశమనం లభించినట్లేనని వర్సిటీ వర్గాలు పేర్కొన్నాయి.

10 ట్రాన్స్‌ఫార్మర్లు.. నిరంతరం విద్యుత్..

కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లో 10 విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లున్నాయి. వర్సిటీ క్యాంపస్ లోపల రేడియోస్టేషన్ ఎదుట విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. వర్సిటీ క్యాంపస్‌లో నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేసేందుకు బందోబస్తు విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు.

వర్సిటీలోని ఫార్మసీ, కెమిస్ట్రీతో పాటు ఇతర లైఫ్‌సైన్స్ కోర్సులు, ఇంజనీరింగ్ ల్యాబ్‌లున్నాయి. వీటిలో పరిశోధనలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అవసరం ఉంటుంది. అలాగే వర్సిటీలో వేల మంది విద్యార్థులు హాస్టల్స్‌లో బస చేస్తారు. వీరికి ప్రతీ రోజు అవసరమైన తాగునీరు, అవస రాల నీరు సరఫరా చేసేందుకు బోర్లు, మున్సిపల్ శాఖ మంచి నీటిని సరఫరా చేస్తుంది. వర్సిటీలో ఓవర్ హెడ్ ట్యాంకును ఏర్పాటు చేశారు. ట్యాంకుకు హై ఓల్టేజ్‌తో నడిచే విద్యుత్ మోటర్లను ఏర్పాటు చేశారు. వర్సిటీలో రాత్రిసమయాల్లో ప్రధాన రహదారులవెంట వీధిలైట్లను ఏర్పాటు చేశారు. దీంతో వర్సిటీలో విద్యుత్ వినియోగం ఎక్కువగా జరుగుతోందని వర్సిటీ వర్గాలు పేర్కొన్నాయి.

ఆర్థిక కష్టాలకు కాస్త ఉపశమనం

రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీలకు బ్లాక్ గ్రాంట్‌ను క్రమంగా ఏడాదికి ఏడాది తగ్గిస్తోంది. విద్యార్థుల పరీక్షల ఫీజులు, ఇతర సర్టిఫికెట్ల ఫీజులను పెంచుకుని అంతర్గత నిధులను సమకూర్చుకుని ఖర్చులను వెల్లదీసుకోవాలని అంతర్గతంగా చెబుతోంది. అయితే విద్యుత్ చార్జీల రూపంతో రూ.లక్షల్లో వర్సిటీకి నెల నెలా ఖర్చవుతోంది. దీంతో విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు వర్సిటీ అధికారులకు ఆర్థిక భారంగా మారింది. హాస్టల్ నడిపేందుకు విద్యార్థుల మెస్ బిల్లులను సైతం రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా ఇవ్వకపోవడంతో హాస్టల్ ఖర్చులన్నీ వర్సిటీ కళాశాలల్లో నుంచి ప్రతీ నెల సర్దుబాటు చేస్తున్నారు.

ఆర్ట్స్ కళాశాల, ఇతర కళాశాలలకు ఊరట..

సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ప్రతీ నెల రూ. లక్షన్నర మేరకు విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. అలాగే సుబేదారిలోని యూనివర్సిటీ పీజీ కళాశాల, మహిళ కళాశాల, న్యాయ కళాశాలలకు రూ.వేలల్లో విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. వీటితో పాటు కొత్తగూడెంలోని యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల, ఖమ్మంలోని వర్సిటీ పీజీ కళాశాలల్లోనూ ప్రతీనెల రూ.లక్ష మేరకు విద్యుత్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వ ఉచిత విద్యుత్‌తో లబ్ధి చేకూరుతోందని వర్సిటీ అధికారులు చేబుతున్నారు. విద్యార్థులకు, వర్సిటీకి ఉచిత విద్యుత్ వరంగా మారిందని చేప్పవచ్చు.



ఉమ్మడి వరంగల్‌లో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో డిగ్రీ కళాశాలలు 14 ఉన్నాయి. ప్రధానంగా నగరంలో కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పింగళి మహిళ ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలున్నాయి. వీటన్నిటికీ ఉచిత విద్యుత్ అందనుంది.

వీటితో పాటు జూనియర్ కళాశాలలు, పాలిటెక్నికల్, ఇంజనీరింగ్, ఇతర పాఠశాల స్థాయి విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ అందనుంది.

గీత కార్మికుడి కుమారులు.. గెజిటెడ్ ఆఫీసర్లు

ఇంగ్లీష్ లెక్చరర్‌గా మనోజ్‌కుమార్ ›› టీఎస్ జెన్‌కో ఏఈగా మరో కుమారుడు


యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న మనోజ్‌కుమార్, వినోద్‌కుమార్, సుమన్

నర్సంపేట టౌన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తేనే బతుకు గడిచే ఓ గీత కార్మికుడు రెక్కముక్కలు చేసుకొని చదివిస్తే తండ్రి పడిన కష్టాన్ని కుమారులు వృథా చేయలేదు. ముగ్గురు కుమారులు ఉన్నత విద్యనభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన నిరుపేద గీత కార్మికుడు గాదెగోని సాంబయ్య-అనసూయ దంపతులకు సుమన్, మనోజ్‌కుమార్, వినోద్‌కుమార్‌లు ముగ్గురు కుమారులు. వీరిలో సుమన్ ఎంఏ(ఇంగ్లిష్) పూర్తి చేసి ప్రభుత్వ లెక్చరర్ (జేఎల్)గా ఉద్యోగం సాధించి ప్రస్తుతం హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వర్తిస్తున్నాడు. రెండో కుమారుడైన మనోజ్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ (ఇంగ్లిష్) పూర్తి చేసి, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీలో బీఈడీ చేసిన అనంతరం ఇదే యూనివర్సిటీలో ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తున్నాడు. ఈ క్రమంలోనే టీఎస్‌పీఎస్సీ పరీక్ష రాసి గురువారం రాత్రి విడుదలైన ఫలితాల్లో ఇంటర్మీడియట్ ఇంగ్లిష్ లెక్చరర్‌గా ఎంపికయ్యాడు.

ఇద్దరు సోదరుల బాటలో..

మూడో కుమారుడు వినోద్‌కుమార్ తన ఇద్దరు సోదరుల స్ఫూర్తితో బీటెక్ (మెకానికల్) విద్యనభ్యసించి గేట్‌లో ఉత్తీర్ణత సాధించారు. గత సెప్టెంబర్‌లో విడుదలైన టీఎస్‌జెన్‌కో ఏఈ ఫలితాల్లో ఎంపికయ్యాడు. అలాగే టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన ఏఈ ఉద్యోగ పరీక్షల్లో ఏఈ మెరిట్ లిస్టులో ఉన్నాడు. ఇలా గీత కార్మికుడి ముగ్గురు కుమారులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో పలువురు వీరిని అభినందిస్తున్నారు.


గీత కార్మికుడు సాంబయ్య-అనసూయ దంపతులు

ఇచ్చిన హామీలను అమలు చేస్తాం : మంత్రి సీతక్క

ములుగు కలెక్టరేట్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన కళాయాత్ర ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని కచ్చితంగా అమలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. జిల్లా పౌరసంబంధాలశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలపై రెండు బృందాల కళాకారులు గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ వివరాలను తెలియజేస్తున్న సందర్భంగా శనివారం జిల్లాకేంద్రంలో కళాకారులు నిర్వహిస్తున్న కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కు గ్యాస్ సిలిండర్ అందజేత, రూ.10లక్షలలోపు ఆరోగ్యశ్రీ పథకాలను విజయవంతంగా అమలు చేయడం జరిగిందని, మరో రెండు పథకాలు అయిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500లు, పింఛన్ల పెంపు కార్యక్రమాన్ని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. గత పాలకులు పదేళ్లకాలంలో 21లక్షలమంది రైతులకు రూ.16వేలకోట్ల రుణమాఫీ చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదినెలల కాలంలోనే 13లక్షలమంది రైతులకు రూ.18వేలకోట్ల రుణమాఫీ చేసిందని, డిసెంబరు 9వతేదీలోపు మిగిలిన రైతులకు


ములుగులో కళాకారుల బృందాలతో మంత్రి సీతక్క

రుణమాఫీ చేస్తామని అన్నారు. రైతులు పండించిన సన్నరకం వరి ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని, పదినెలల కాలంలోనే 53వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు. రానున్న వారంరోజుల్లో మరో 9వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేస్తామని తెలిపారు. డీఎస్సీ ద్వారా ములుగు జిల్లాలో 195మంది ఉద్యోగాలు పొందారని అన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందినవారి వివరాలను సేకరించి ప్రజల ముందు ఉంచుతామని, కళాకారులు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ టీఎస్.దివాకర, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా పౌరసంబంధాలశాఖ అధికారి ఎమ్డీ.రఫిక్, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలి

దివ్యాంగులను ఎవరూ చిన్నచూపు చూడవద్దని, దివ్యాంగులు ఆందోళన చెందకుండా ముందుకు సాగుతూ అన్నిరంగాల్లో రాణించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మహి ళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి క్రీడోత్సవాలను ఆమె కలెక్టర్ టీఎస్.దివాకర, జిల్లా గ్రంథాల యసంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా సంక్షేమ అధికారి కె.శిరీష, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, దివ్యాంగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంతా అప్రమత్తం..!

● ములుగు ఘటన నేపథ్యంలో పోలీసుల తనిఖీలు

మహదేవపూర్ రూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి) : వాజేడు ఘటనతో అప్రమత్తమైన పోలీసులు రెండో రోజైన శనివారం మహదేవపూర్, పలిమెల మండలాల వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేశారు. పలిమెల మండలంలోని లెంకలగడ్డతో పాటు మహదేవపూర్ మండలంలోని పెద్దంపేట వద్ద పలిమెల ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేశారు. ఇరు మండలాల మీదుగా రాకపోకలు సాగించే వాహనాలను తనిఖీ చేసి ఆరాతీశారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు లేని వారికి జరిమానాలు విధించారు. ములుగు జిల్లా వాజేడు మండలానికి తక్కువ దూరంలోనే పలిమెల మండలం ఉండటంతో పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోకి ప్రవేశించే అన్ని రహదారుల్లో నిఘాను పటిష్టం చేసినట్లు సమాచారం. మహదేవపూర్, పలిమెల మండలాల్లోని వంతెనలు, లోలెవల్ కల్వర్టులను తనిఖీ చేశారు. టార్గెట్లకు సైతం సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎన్నడూ లేని విధంగా మావోలు తమ ఉనికి చాటి హత్యాఘాతుకానికి పాల్పడటంతో ముందస్తుగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.


లెంకలగడ్డ వద్ద తనిఖీలు చేస్తున్న ఎస్సై

వ్యక్తికి తీవ్ర గాయాలు

భూపాలపల్లి కృష్ణకాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శనివారం భూపాలపల్లి మండలంలోని రాంపూర్-చికెన్‌పల్లి గ్రామాల మధ్యలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహముత్తారం మండలం కొత్తరేగుల గూడెం గ్రామానికి చెందిన గుడిపాటి శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి వస్తున్నాడు. ఈ క్రమంలో మార్గం మధ్యలో చికెన్‌పల్లి గ్రామం దాటాక వచ్చిన మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుకింద చెట్ల పొదల్లోకి దూసుకెళ్లి కిందపడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయమై చెట్ల పొదల్లోనే స్పృహ కోల్పోయాడు. అటు వైపుగా వెళ్తున్న కొంత మంది అతన్ని గమనించి 108కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం వంద పడకల ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయమై రక్తస్రావమైన ఆయన పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిసింది.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

కాటారం, నవంబరు 23(ఆంధ్రజ్యోతి):మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన ఏడో తరగతి విద్యార్థిని గాజుల మౌనిక రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ చల్ల సునీత శనివారం తెలిపారు. తెలంగా ణ స్టేట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో అండర్-12 విభాగం జావలిన్ త్రో ఈవెంట్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన మౌనిక మంచిర్యాల జిల్లా కేంద్రంలో డిసెంబర్ 1న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందని పీఈటీ రాజేశ్వరి వెల్లడించారు. మౌనికను ప్రిన్సిపాల్ సునిత, ఉపాధ్యాయులు, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు


గోవిందరావుపేటలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

గోవిందరావుపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, కోతలను ఆపాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు గుండు రామస్వామి, కార్యదర్శి సామ చంద్రారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో వారు మండలకేంద్రంలో ధాన్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, తేమశాతం 17 ఉన్నా తీసుకోవాలని అన్నారు. క్వింటాకు 4నుంచి 5కిలోలు కటింగ్ చేస్తున్నారని, దీంతో రైతు ఎకరాకు రూ.3వేల వరకు నష్టపోతున్నాడని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయాలని, బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కడారి నాగరాజు, కాప కోటేశ్వర్‌రావు, అంబాల మురళి, వంక నగేష్, పగిళ్ల లింగారెడ్డి, క్యాతం సూర్యనారాయణ, మంచాల కవిత, కోటె కృష్ణారావు, అమ్జద్, ఐలయ్య, మహేందర్, బుచ్చయ్య పాల్గొన్నారు.

కుటుంబ సర్వే డాటా ఎంట్రీ షురూ..!

● మండలంలో 99.99శాతం సర్వే పూర్తి


మండల పరిషత్‌లో డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎంపీవో

కాటారం, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలవ్యాప్తంగా 24 గ్రామపంచాయతీల్లో గత 12 రోజులుగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ ప్రక్రియ శనివారం ప్రారంభమైంది. స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్, ఐకేపీ కార్యాలయాలు, ఐటీఐ కళాశాల, ఎంఆర్‌సీలో ఆపరేటర్లు డాటా ఎంట్రీ చేస్తున్నారు. 5 కేంద్రాల్లో 45కంప్యూటర్ల ద్వారా సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో బాబు తెలిపారు. కాగా వెబ్‌సైట్ సక్రమంగా పనిచేయకపోవడంతో డాటా ఎంట్రీ ఆలస్యం అవుతున్నదని ఆపరేటర్లు తెలిపారు. డాటా ఎంట్రీ ప్రక్రియను ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి, తహసీల్దార్ నాగ రాజు పర్యవేక్షించారు. మండలంలోని 24 జీపీల పరిధిలో సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే 99.99 శాతం పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. మండలవ్యాప్తంగా 12, 672కుటుంబాలకు గానూ 12,650కి పైగా సర్వే పూర్త యింది.

కాంగ్రెస్ పార్టీది ప్రజా వంచన పాలన

మంథని బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పుట్ట మధు

మహాముత్తారం, నవంబరు23(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడాన్ని ప్రజలు ఈసడించుకొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. మంథని నియోజకవర్గంలో ఆయన చేపట్టిన కాంగ్రెస్ ప్రజావంచన దినాలు అనే కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలసి నిర్వసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీలతో పాటు అలవిగాని 420 హామీలను అమలు చేయక ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాలలో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని ఇప్పుడు రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న మంత్రులు తలో మాట చెప్పి తప్పించుకు తిరుగుతున్నారని అన్నారు. మంత్రి ఆదేశాలతో అమాయకులైన తమ నాయకలపై రౌడీషీట్లు తెరుస్తున్నారని, కేసు పెటుతున్నారని అన్నారు. పోలీసులు ప్రజా సేవకులుగా ఉండాలని పాలకుల అడుగులకు మడుగులొత్తరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శాంతకుమార్, మాజీ జడ్పీటీసీ రాజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అనిల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, మార్క రాముగౌడ్, వసంత రూపానాయక్, సురేష్, ప్రశాంత్‌రెడ్డి, బాలాజీనాయక్, చీకట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న ఇన్‌చార్జి పుట్ట మధు తదితరులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

కాటారం : మండలంలోని చింతకాని గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శనివారం పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన అరిగెల దుర్గమ్మ, పొట్ట నితిన్ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే అనారోగ్యంతో బాధ పడుతున్న సుంకె పోచమ్మ, ఆత్కూరి వెంకటిలను మధు పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్రలో విజయంపై బీజేపీ నేతల సంబురాలు

మహదేవపూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి) : మహదేవపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మహదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మహారాష్ట్రలో వెలువడిన అసెంబ్లీ ఫలితాల్లో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు టపాసులు కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ బీజేపీ అధ్యక్షులు ఆకుల శ్రీధర్, మాజీ అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, బీజేపీ నాయకులు కన్నెబోయిన ఐలయ్య, సాగర్ల రవి, బీజేపీ కార్యకర్తలు వంశీ, వెంకటేష్, రాజు, సాయి, రాకేష్, నాగరాజు, శ్రావణ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

● కాటారం (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బీజేపీ నాయకులు శనివారం బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి శాసనసభ ఎన్నికల ఫలితాల్లో 2/3 మెజార్టీకి పైగా సీట్లు గెలుపొంది భారీ విజయం సాధించడంపై సంబరాలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఫలితాల్లో చతికిలపడిందని ఎద్దేవా చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి, జిల్లా, మండల నాయకులు దుర్గం తిరుపతి, బొమ్మన భాస్కర్‌రెడ్డి, పాగె రంజిత్‌కుమార్, గంట అంకయ్య, ఆత్మకూరి స్వామి, జిల్లెల్ల శ్రీశైలం, మంత్రి సునీల్, మల్లారెడ్డి, తోయ్య తదితరులు పాల్గొన్నారు.


మహదేవపూర్‌లో సంబరాల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

భూపాలపల్లికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావాలి

భూపాలపల్లిటౌన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): అథ్లెటిక్ పోటీలలో భూపాలపల్లికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని సీఐ నరేష్‌కుమార్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్ ఎంపిక పోటీలు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీఐ నరేష్‌కుమార్ హాజరై క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని సూచించారు. అలాగే జిల్లాకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా క్రమశిక్షణతో ఆడాలని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం సబ్‌జూనియర్, జూనియర్ రన్నింగ్, లాంగ్‌జంప్, జావెలిన్‌త్రో, బ్రాడ్‌జంప్ పోటీలు నిర్వహించారు. కష్టపడి చదివి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పొక్కూరి చిన్న రాజయ్య, ఉపాధ్యక్షుడు పర్స శ్రీనివాస్, జాగరి అజయ్, సాంబమూర్తి, ప్రసాద్, రాజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్


అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్

మల్హర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొయ్యూర్‌లోని ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని శనివారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ పరిశీలించారు. గ్రామంలోని ఎమ్మార్సీ భవనంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా వసతులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే పాఠశాలలోని వంట సామగ్రి, స్టోర్ రూమ్‌లను పరిశీలించి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంఈవో లక్ష్మణ్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.10 నాణేలు చట్టబద్ధమైనవి

కేజీవీబీ మేనేజర్

వెంకటాపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పదిరూపాయల నాణేలు చట్టబద్ధమైనవని, వాటిని రోజువారీ లావాదేవీలకు ఉపయోగించవచ్చని వెంకటాపూర్ కాకతీయ గ్రామీణవికాస్ బ్యాంకు మేనేజర్ చిగురుమామిడి సుమన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్బీఐ ఉత్త ర్వుల మేరకు రూ.10నాణేల వాడకంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో రూ.10 నాణేల చెల్లుబాటు అవుతుందని, ఈ నాణేలు అన్ని చోట్ల తీసుకో వచ్చనే పోస్టర్లను ప్రజా రవాణా ప్రాంతాల్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రజలు రూ.10నాణేల వాడకాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

పొంచి ఉన్న ప్రమాదం..

మల్హర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి) : మండలలోని కొయ్యూర్ నాగులమ్మ వద్ద తాడిచర్లకు వెళ్లే క్రమంలో మొదటి గుట్ట దిగే ముందు రోడ్డు పై ఉన్న విద్యుత్ తీగలు వద్ద ప్రమాదం పొంచి ఉంది. ఈ విద్యుత్ తీగల చుట్టూ చెట్ల కొమ్మలు, చెట్ల తీగలు అల్లు కోవడంతో కిందకు వంగాయి. దీనికి తోడు రోడ్డు ఎత్తు పెరగడం అవతలి వైపు వేసిన విద్యుత్ స్తంభం పురాతనమైనది కావడం వల్ల విద్యుత్ తీగలు లారీలకు తగిలి ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. అధికారులు స్పందించి ప్రమాదం సంభవించక మునుపే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


తీగలను ఆనుకుని ఉన్న కొమ్మలు

గురుకులాల్లో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

కాటారం, నవంబరు 23(ఆంధ్రజ్యోతి):మండలంలోని పలు గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లను శనివారం కాటారం డివిజన్ సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీవో వీరస్వామి వేర్వేరుగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు గురుకుల విద్యాలయాలు, హాస్టల్స్ లో భోజనం, వంట సరుకుల నాణ్యత, పరిసరాలు, వంటగదు ల శుభ్రతను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. మండలకేంద్రంలోని కస్తూర్బా విద్యాలయం, గిరిజన సంక్షేమ బాలుర, బాలికల గురుకులాలు, మహాత్మా జ్యోతిబా పూలే గురుకులం, మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, జిల్లా, మండల అధికారులు తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి అధికారులు సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని ప్రిన్సిపాల్స్, ఎస్‌వోలకు సూచించారు. తనిఖీల సందర్భంగా పరిశీలించిన వివరాలను వారికిచ్చిన ఫార్మాట్‌లో నమోదు చేశారు. ప్రిన్సిపాల్స్ లాల్, సునీత, శశిధర్, నాగలక్ష్మి, కార్యదర్శి సమీర్‌ఖాన్, వార్డెన్లు తదితరులుఉన్నారు.


కస్తూర్బాలో భోజనాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

ఏటూరునాగారంలో ప్రజాపాలనపై కళాయాత్ర

ఏటూరునాగారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట ప్రభుత్వ పథకాలపై ఆటపాటలతో కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి గోల్కొండ బుచ్చన్న బృందం ఆధ్వర్యంలో ప్రజాపాలన కళాజాతలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారులు ఈర్ల సాగర్, రామంచ సురేష్, రేలా కుమార్, ఉండ్రాతి భాస్కర్, కామెర దీపక్, మొగిలిచర్ల రాము, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చిట్యాల, నవంబరు 23(ఆంధ్రజ్యోతి) మండలంలోని నైన్‌పాక గ్రామ శివారులో శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై శ్రావన్‌కుమార్ తెలిపారు. వాహన యజమానులు దామరంచపల్లి, రాయపల్లి, రేగొండ గ్రామా లకు చెందిన బండి కిరణ్, నీటూరి లింగారావు, పట్టెం శంకర్‌లపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. నిబంధనలు పాటించాలన్నారు. వాహన తనిఖీల్లో ఏఎస్సై సమ్మిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, యాకయ్య, కానిస్టేబుళ్లు నవీన్, అస్లం, నాగరాజు, సందీప్‌లు పాల్గొన్నారు.

● మహదేవపూర్ : మహదేవపూర్ మండలం పలుగుల క్వారీ నుంచి ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న రెండు ఇసుక లారీలను శనివారం పట్టుకున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు కుదురుపల్లి వద్ద తనిఖీలు చేస్తుండగా ఓవర్‌లోడ్‌తో ఉన్నట్లు పోలీసులు గమనించారు. ఓవర్‌లోడ్ ఉన్న ఇసుక లారీలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి

కాటారం, నవంబరు 23(ఆంధ్రజ్యోతి):మండలంలోని గుమ్మళ్లపల్లిలో గేదెల కాపర్లు వావిళ్ల వెంకటయ్య, మేడిపల్లి కేశవ్‌లపై దాడి చేసి కులం పేరిట దూషించిన సురేందర్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు బోడ రాజు, అంబేద్కర్ సంఘం, ఎమ్మార్పీఎస్ నాయకులు పొట్ట పోచయ్య, బొడ్డు రాజబాపు, బొడ్డు ఆశయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ గేదెలను మేపుకుని ఊళ్లోకి వచ్చే క్రమంలో మిర్చి చేనులో గేదెలు పడి నాశనం చేశాయని సురేందర్ వారిని ఇష్టం వచ్చినట్లు కొట్టాడని ఆరోపించారు. గేదెల కా^పర్లను కొట్టిన వారిపై అధికారులు కేసు నమోదు చేసి న్యాయం చేయాలన్నారు.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

కాటారం, నవంబరు 23(ఆంధ్రజ్యోతి):అర్హులైన ప్రజలందరికీ కేజీటూపీజీ ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం, 200గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు, సాగునీటి సరఫరాతో కూడిన ఎకరం భూమి, ఉపాధి అవకాశాలందించి ఆర్థిక స్థితిని మెరుగుపర్చాలని ధర్మ సమాజ్‌పార్టీ మండల అధ్యక్షుడు కోరళ్ల శ్యామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ పిలుపు మేరకు శనివారం 5డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ నాగరాజుకు అందించారు. 'విద్య, వైద్యం, ఇల్లు, భూమి, ఉపాధి' అనే డిమాండ్లతో ధర్మ సమాజ్ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మండల నాయకులు మహేష్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

కేజీబీవీని సందర్శించిన మండల స్పెషలాఫీసర్

మొగుళ్లపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొరికిశాల గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం మండల స్పెషలాఫీసర్ సునీత సందర్శించారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశాల మేరకు కేజీబీవీలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ఉపాధ్యాయులు, విద్యార్థినుల హాజరు రిజిష్టర్లను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అల్పాహారాన్ని పరిశీలించిన ఆమె విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేసి సంతృప్తి వ్యక్తంచేశారు.

మండలంలో బంద్ ప్రశాంతం

మహదేవపూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి) : మహదేవపూర్ మండలంలోని అమరేశ్వరస్వామి ఆలయంలో హనుమాన్ ఉప ఆలయంలో జరిగిన సంఘటనను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శనివారం బంద్ ప్రశాంతంగా ముగిసింది. కూరగాయల మార్కెట్, పలు విద్యా సంస్థలు, దుకాణ సముదాయాల వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. కాగా ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని పలువురు కోరారు.

● మహదేవపూర్ రూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): అంబట్‌పల్లి అమరేశ్వరాలయంలోని హనుమాన్ విగ్రహం దగ్ధమైన ఘటన నేపథ్యంలో శనివారం మహదేవపూర్ మండల బంద్ ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోనూ వ్యాపార సముదాయాలు, పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ ఘటనను నిరసిస్తూ బజరంగ్‌దళ్ మండలశాఖ బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. కాగా బంద్‌నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అల్లర్లకు తావులేకుండా సీఐ రాంచందర్‌రావు, ఎస్సై పవన్‌కుమార్‌లు పటిష్ట చర్యలు తీసుకున్నారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

మల్హర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి) : పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని డీఈవో రాజేందర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌ని అడిగి తెలుసుకున్నారు. శనివారం మండలంలోని మల్లారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. అలాగే మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నది లేనిది విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు జరుగుతున్నవి లేనిది వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి తీసుకుంటున్న చర్యలను గురించి స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో నెలకొన్న సమస్యలను గురించి విద్యార్థులు, ఉపాధ్యా యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కొయ్యూర్ ఎమ్మార్సీని పరిశీలించారు. స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరి, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రాజగోపాల్, సీఆర్పీ సమ్మయ్య పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఎన్నిక

మహదేవపూర్ రూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి) : బొమ్మాపూర్, ఎల్కేశ్వరం గ్రామాల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఎన్నిక శనివారం జరిగింది. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కోకన్వీనర్ బుర్రి శివరాజు, మండల కన్వీనర్ నీర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారు. బొమ్మాపూర్ గ్రామ కన్వీనర్‌గా ముల్కల ప్రవీణ్, కోకన్వీనర్లుగా గోషిక నగేష్, అరిగెల సతీష్, తిరుపతి, గుండు నాగరాజు, మాదరి రాజు, కొప్పుల విష్ణు, మేకల వెంకటి, రవీందర్‌లు ఎన్నిక కాగా ఎల్కేశ్వరం గ్రామ కన్వీనర్‌గా పల్లె రాజు, కోకన్వీనర్లుగా తలారి బుచ్చ య్య, కోల సురేందర్, గద్ద రాజయ్య, మద్దెల శ్రీకాంత్, కోల రవీందర్, రాజయ్య, చకినాల నీలయ్య, గోక సంపత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 1,2024న జరిగే మాలల సింహగర్జన విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం మాలల సింహగర్జన పోస్టర్లు ఆవిష్కరించారు. మండల కన్వీనర్లతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

- బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు

ఏటూరునాగారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం మని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మరి లక్ష్మణ్ బాబు హామీ ఇచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఓడవాడకు చెందిన గుగ్గారి నాగేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ములుగు జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌బాబు, మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నర్సయ్య, ఎమ్డీ. ఖాజాపాషా, జాడి బోజరావు, బోట రమణయ్య, వంగాల వీరన్న తదితరులు పాల్గొన్నారు.


మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు